REGD. NO. [illegible]
12 పేజీలు 75 పైసలు
30-7-1982 శుక్రవారం

పారిశ్రామికులారా !
వ్యవసాయ సోదరులారా!
ఎన్నుకోండి మీయొక్క ఉత్తమ
అభిరుచికి అభివృద్ధికి తోడ్పడే
సుగుణా
మోటార్లు, పంపుసెట్లు
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
W. 16/592-1,
వచేదారుపేట రోడ్డు-నెల్లూరు.
ఫోన్ : 5189

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 30

కళ్యాణ ఘడియలో
కన్నులకు విందునిచ్చే
వస్త్రాలు ధరించండి
VIMAL
అథరైజ్డ్ షోరూమ్
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1

# జనార్ధనరెడ్డా? విజయభాస్కరరెడ్డా?

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్ర నాయకత్వం మార్పునుగురించి జోరుగా సాగుతున్న ఊహాగానాలకు అవలా ప్రాతిపదికే లేదని చెప్ప లేము. ఢిల్లీనుంచి తిరిగివచ్చిన నాయకులు ఎవరినికదిలించినా, వెంకట్రామ్‌కు ఉద్వాసన తప్పదనే చెబుతున్నారు. అయితే రాలేదన్న అభిప్రాయం ఢిల్లీనాయకులలో గాఢంగా పాతుకుపోయిందని చెబుతున్నారు. వెంకట్రామ్ అధికారంలోకి వచ్చి ఆరునెలలే అయింది. ఆయన అధికారంలోకి వచ్చిన పరిస్థితులు భిన్నమైనవి. అంజయ్య ముఖ్యమంత్రిగా విఫలమయి

## నాయకత్వం మార్పు ఇప్పుడా ? ఎప్పుడు ?

ఎప్పుడు, ఎట్లా ఈ మార్పు జరగుతుందనేది మిస్టరీగానే మిగిలిపోతున్నది. ఢిల్లీ నుంచి ఈవిషయమై వస్తున్న వార్తలు గందరగోళంగా వుంటున్నాయి.

వెంకట్రామ్ సారథ్యంలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు (ఐ) పార్టీ నెగ్గుకు నారని. పార్టీ ప్రజలలో నవ్వులపాలయిందని, పార్టీకి తిరిగి జవసత్వాలు చేకూర్చ గల కొత్తనాయకుడు కావాలని పార్టీ నాయకులు భావించారని. ప్రజలలో నమ్మకం కలిగించడానికి, ప్రభావం కన బరచడానికి అంజయ్యను హఠాత్తుగా దించివేయడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలనుకూడా వాయిదావేయడంజరిగింది. ఇందుకు ప్రధాన కారణం. రాష్ట్రంలో వ్యవహారాలను చక్కదిద్దడానికి "షాక్ ట్రీట్‌మెంట్" ఇవ్వారన్న అభిప్రాయం ప్రజలలో కలిగించడమే.

అధిష్టానవర్గం అనుసరించిన పద్ధతి ఎంతవరకు సత్ఫలితాలు ఇచ్చిందో చెప్పశంకష్టంకాని, మార్పు మంచికోసమే జరిగిందన్న అభిప్రాయం ఆయన వారసుడుగా వచ్చిన వెంకట్రామ్ మాత్రం కలిగించలేకపోయారు. ఆయన పరిపాలనను చేపట్టినతర్వాత రాష్ట్రంలో ఒకవిధమైన స్తబ్దత ఏర్పడింది ప్రజలపై నాయకత్వం మార్పు ఎట్టిప్రభావాన్ని చూపలేకపోయింది నాయకత్వం మార్పు కేవలం మార్పుకోసమే జరిగినట్లు, ప్రజల మంచికోసం కాదన్న ప్రచారం ప్రబలంకావడానికి వెంకట్రామ్ వైఫల్యం చాలావరకు కారణమని చెప్పవచ్చు

రాజ్యసభ ఎన్నికలలో పార్టీ ఘోర వైఫల్యం వెంకట్రామ్ రాజకీయ బలహీనతలను బహిర్గతంచేయగా, అభివృద్ధి కార్యక్రమాలలో నిశ్చలత్వం ఆయన పాలనా వైఫల్యాలను వెలికితెచ్చింది నాయకత్వం మార్పు ఏ ఆశయంకోసం జరిగిందో ఆ లక్ష్యం నెరవేరలేదని, తాము తప్పటడుగు వేశామని ఢిల్లీపెద్దలు పశ్చాత్తాపపడడం ప్రారంభించారు. ఈ విషయం పలువురు రాష్ట్రనాయకులతో ఢిల్లీ నాయకులు స్పష్టంగానే చెబుతూవచ్చారు

—తరువాయి 8 వ పేజీలో

## చావుదప్పి...

కౌన్సిల్ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు తొమ్మిదిమంది విజయం పొందారు. ఐదుగురు మొదటి లెక్కింపులో, ఇద్దరు రెండవ లెక్కింపులో; మూడు, నాలుగు లెక్కింపులలో ఒకరొకరు ఎన్నికైనారు. అంటే చావుదప్పి కన్ను లొట్టపోయినట్లయిందన్న మాట!

మార్క్సిస్టుఅభ్యర్థిఓడిపోయాడు; ఊహించినట్లే సంపన్నుడు ముళ్ళపూడి నరేంద్రనాథ్ గెలిచాడు.

ఎన్ని కట్టుదిట్టాలు చేసినా, ఎంత పకడ్బందీగా వ్యవహరించినా, ధనం మంచినీళ్ళగా ప్రవహించినా కాంగ్రెస్‌ఓట్లు పదిహేనైనా తూటుపోయివుంటాయని అంచనా. కాంగ్రెస్‌వాదులు సిగ్గుతో తలవంచుకోవలసిన విషయం !



మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే జ్యోతి. మా అభివృద్ధి కారకులు, అనురాగంతో మమ్ముల తన గుండెలలో దాచుకొన్న ప్రేమమయుడు.

మా తండ్రి

మాగుంట రాఘవరెడ్డిగారి

పంచమ వర్థంతి

1-8-82 తేది ఆదివారం

పేడూరు గ్రామంలో జరుపబడును,

వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

-మాగుంట సుబ్బరామిరెడ్డి అండ్ బ్రదర్స్

-సిద్ధవరపు మధుసూదనరెడ్డి అల్లుడు

# ఎక్కడికి...?

రాష్ట్రపతిగా పదవీవిరమణచేస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రమాణస్వీకారం చేస్తూ శ్రీ జైల్‌సింగ్ - ఇద్దరూ ప్రధానంగా ఒకే విషయాన్ని ప్రస్తావించడం యాదృచ్ఛికమే కావచ్చు. అది ఈనాటి సామాజిక స్థితికి ప్రతిబింబం. జాతి శ్రేయస్సు నాకాంక్షించేవారెవరైనా అదింగా స్పందించక తప్పదు.

జాతిజీవనంలో క్రమక్రమంగా కనుమరుగవుతున్న విలువలనుగూర్చి వారిరువురూ ప్రస్తావించారు. ప్రజా జీవితంలో అవినీతి పెరిగిపోతున్నందుకు, క్రమశిక్షణ తరిగిపోతున్నందుకు ఇరువురూ ఆందోళన వ్యక్తం చేశారు. భాషలో తేడా తప్ప, ఇద్దరూ ఒకే భావాన్ని వెల్లడించారు.

నిస్తేజ ప్రజాస్వామ్యవ్యవస్థకు నీతి నిజాయితీ, సహనం పునాదులవంటివి అంటూ సంజీవరెడ్డిగారు, ఈనాటి రాజకీయ రంగంలో ఈ మౌలిక విలువలు కనుమరుగైపోతున్నందుకు బాధపడ్డారు. ప్రజాస్వామ్య విధానాన్ని ప్రజలు స్పష్టంగా కోరుతున్నా, దాన్ని రాజకీయవాదులు అపహాస్యం పాల్జేస్తున్నారని; అందుచేత ప్రజలలో విరక్తి రోజురోజుకూ ప్రబలమవుతూందని; ఈ పరిస్థితులను వారెంతో కాలం సహించలేరని ఆయనన్నారు.

ఈ మాటలలోని నిజాన్ని ఎవరూ నిరూపించనవసరంలేదు. దేశంలో నిత్యం జరుగుతున్న అనేకానేకసంఘటనలు ఈ వాస్తవాన్ని చాటుతోటనే చాటుతున్నాయి. మరీ యిటీవలి కాలంలో దేశంలో అవినీతి అవధులు మీరి, ప్రజారంగాలన్నిటినీ దట్టంగా అలుముకొని, కరదీపికజీవనవిధానమే అయిపోయింది. 'అవినీతిరోగపూరిత బధిరాంధకశవం' కానివారు ప్రజారంగంలో చాలా అరుదుగా తప్ప కనబడడంలేదు. అవినీతి అట్టడుగునుంచి అందరపు టంచులదాకా వ్యాపించిపోయింది.

అంతెందుకు? రెండు రాష్ట్రాలలో యిప్పుడు జరిగిన కౌనసిమండలి

**జనాక్రైషు**

ఎన్నికల తీరుతెన్నులనుచూస్తే అర్థమవుతుంది - మన ప్రజారంగం ఎంతగా కలుషితమైపోయిందీ! మనరాష్ట్రంలో అధికారపక్షానికి తన అభ్యర్థులందర్నీ నిశ్చింతగా గెలిపించుకోగల బలం వున్నా, ఎన్నోకట్టుదిట్టాలు చేయవలసి వచ్చిందంటే, దానివెనుక ఏ అదృశ్యశక్తివుందో ఎవరైనా సులభంగా ఊహించుకోవచ్చు. అంత పకడ్బందీగా ఏర్పాట్లుచేసినా, అప్పటికీ కొంత క్రాస్ ఓటింగ్ జరగకపోలేదు. దీన్నిబట్టి మన రాజకీయరంగంలో నైతికవిలువలు, క్రమశిక్షణ ఏ స్థాయిలో వున్నాయో అర్థంచేసుకోవచ్చు. పార్టీల మద్దతు లేకపోయినా, ఇండిపెండెంట్ అభ్యర్థి గెలవగల్గడం ఏమహిమవల్లనో ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

మంత్రులమీద, అధికారంలో వున్న ప్రజాప్రతినిధులమీద ఇటీవలి కాలంలో వస్తున్నన్ని ఆరోపణలు యిదివరకెప్పుడూ రాలేదు. ఏఆరోపణకైనా, ఎంతటి ఆరోపణకైనా వారు అతీతులు కారనే భావం ప్రజలలో గాఢంగా నాటుకపోయింది స్వార్థప్రయోజనాలకోసం సొంతలాభం కోసం, వారు ఎంతకైనా దిగజారగలరనే నమ్మకం ప్రజలలో ఏర్పడిపోయింది. అందువల్లనే ఇటీవల ఒక దశాబ్దకాలంలో ప్రజాప్రతినిధుల ప్రతిష్ఠ నామరూపాలు లేకుండా పోయింది: ఇంకాపోతూంది ఇది ప్రజాస్వామ్య మనుగడకేకాదు, దేశ రాజకీయ వ్యవస్థకే ప్రమాదకరమైన పరిస్థితి. సంజీవరెడ్డిగారన్నట్లు, ఈ పరిస్థితి యిట్లాగే కొనసాగితే ప్రజలు మాస్తూఊర్కోలేరు.

కొత్తరాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ హెచ్చరించినట్లు, జాతిజీవనంలో క్రమశిక్షణ యిప్పుడత్యంతావశ్యకం. క్రమశిక్షణలేకపోతే- ఆయనన్నట్లు- మన సాంఘిక రాజకీయవ్యవస్థేకాక, మొత్తం విలువలన్నీ సర్వనాశనమైపోయే అవకాశం వుంది. దీన్ని ముఖ్యంగా రాజకీయరంగంలో, పరిపాలనాబాధ్యతలలో వున్నవారు గుర్తించాలి; తమపట్ల ప్రజలలో నానాటికీ క్షీణించిపోతున్న విశ్వాసాన్ని పునరుద్ధరించుకోగల్గాలి. లేకపోతే ఈ దేశం ఏమైపోతుందో, ఎక్కడికి పోతుందో....! ○

# ★ ★ జనవాణి

## జీతంబాకీ ఇవ్వండి!

గ్రామీణ వైద్యశాలల సేవకులకు జీతంస్కేలుపెంచి, కరువుభత్యంతోకలిపి ఇవ్వమని పంచాయితీరాజ్‌శాఖ జి. ఓ. విడుదలచేసినా, సమితిఅధికారులు దానిని నిర్లక్ష్యం చేస్తున్నారు. పాతపద్ధతిలోనే జీతాలిస్తున్నారు. ఈ జి. ఓ. ప్రకారం మార్చి 79 నుంచి మాకు బకాయిలున్నాయి. వాటిని ఇప్పించి, ఇప్పటికీన్నీ-జీతాలు ఈ జి. ఓ. ప్రకారమే ఇవ్వాలని కోరుతున్నాము.

నెల్లూరు —డాక్టర్ జె. శ్రీరాములు

## 'సింహపురి' అనండి!

స్వాతంత్ర్యంపొందినతర్వాత ప్రపంచ దేశాలెన్నో తమపేర్లను, తమనగరాల పేర్లను మార్చుకొన్నాయి సిలోన్ శ్రీలంక అయింది: కంబోడియా, కంపూచియాగా మారింది ఏస్వాతంత్ర్యమూ రాకున్నా, మద్రాసీయులు తమనగరంలోని వీధుల పేర్లు మార్చుకొంటున్నారు; ప్రాంతాలకు తమిళపేర్లు పెట్టుకొంటున్నారు. ఈనాడు మద్రాసులో తెలుగుపేరుతోవుండేవీని, రోడ్డు ఒక్కటైనా లేదు. తెలుగుబోర్డులు కూడా ఎక్కడా కన్పించడంలేదు.

అట్లే, మన నెల్లూరునుకూడా, సింహపురిగా ఎందుకు పిలవకూడదు? అది మన ప్రాచీన నామం అయినప్పుడు, వ్యవహారంలోకి ఎందుకు తేకూడదు? పేరులోన పెన్నిధిలేదని కొట్టిపారేయకండా, ఈ సూచన పరిగణించాలని మనవి.

మద్రాసు —ఎల్. ఆర్. రెడ్డి.

## చేరని టెలిగ్రాం

నెల్లూరునుంచి హైదరాబాదుకు 10 తేది టెలిగ్రాంఇస్తే, అది చేరనేలేదు. నాభార్యను ఒంటరిగా నగరానికిపంపుతూ, ఆమెను కొత్తకాబట్టి నా కుమార్తెను బస్టాండుకు రావలసినదిగా తెల్పుతూ టెలిగ్రాం ఇచ్చాను. దానికిరు. 6-50లు ఖర్చి వసూలుచేశారు. నా భార్య 12 తేది ఎల్లో తంటాలుపడి, ఇల్లు చేరిందిగాని, ఆ టెలిగ్రాంమాత్రం ఇప్పటికీ అందలేదు. అది మధ్యలో పోయిందా? నెల్లూరునుంచే పంపలేదా? ఏ పోస్టుమ్యానైనా, ఇంటిదాకా రాలేక మధ్యలోనే చించివేశాడా? పోస్టల్‌శాఖ జవాబుచెప్పాలి! అదృష్టవశాత్తు పనిగాలేదనే కుంటిసాకుకు అవకాశంలేదు.

నెల్లూరు —ఎ. నారాయణమూర్తి

## రోడ్డుమధ్యలో చెత్తతొట్టి


జమీన్‌రైతు కార్యాలయం వున్న వీధిలో, మొగుదాల ఒక చెత్తతొట్టివుంది. దాన్ని ఎందుకల్లనో రోడ్డుమధ్యకు నెట్టారు; తిరిగి యథాస్థానంలో పెట్టను బద్ధకిస్తున్నారు. వారంపదిరోజులనుంచీ అట్లేవుంది; పత్రిక కార్యాలయం, ఒక కాపుపధ్యుడు, ఒక కావనమండలిసభ్యుడు వున్నవీధి యిది. వారుసరే - యిద్దరు

-కారవ 11 వ పేజీలో


# ట్రాక్టర్ పెద్దటైర్ల రిట్రేడింగ్



You Save more by Our Retreading



అన్ని రకాల ట్రాక్టర్ రియర్ టైర్లు రిట్రేడింగ్‌కు యిక నెల్లూరు వదలి పోవల్సిన పనిలేదు. మేము నూతనంగా తెప్పించిన రిట్రేడింగ్ మౌల్డ్సుతో అన్నిరకాల ట్రాక్టరు వెనుక (పెద్ద) టైర్లు గ్యారంటీతో రిట్రేడింగ్ చేసివ్వగలము.

-ఒకసారి చేయించి చూడండి-

సైజులు : 10x28, 11x28. 12x38, 14x28, 16x28


# నెల్లూరు రిట్రేడింగ్ కంపెని

ఫ్యాక్టరీ : పాలిటెక్నిక్ ఎదురుగా
నెల్లూరు-5
ఫోన్ : కోవూరు 94

షోరూమ్ : ఎం. కె. ఎంటర్‌ప్రైజెస్
3-4, మునిసిపల్ బిల్డింగ్స్, సుబేదారుపేట
నెల్లూరు-1. ఫోన్ : నెల్లూరు 3293

మీ రాక నభిలషించు : కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మేనేజింగు డైరెక్టర్.

**ఆగస్ట్ 15 నుండి 7 శాతం ధరలు పెంచబడును.**



సర్వకళా విలసితం
సకలశోభా సమన్వితం
సర్వోత్కృష్ట కళామకుటం
స్వర్గ సౌఖ్య మందిరం
స్వప్నరమ్య సుందరం
అందానికి నిలయం
ఆనందాల ఆలయం
మా కళామందిరం
సింహపురి
సినిమా ప్రేక్షకుల
కలల ఫలితం

కృష్ణ
కావేరి
కళ్యాణి

త్రిభువన మోహన
త్రిభువన సముదాయం
రాఘవ సినీ కాంప్లెక్స్
చిత్రకళా మందిరం

*

సింహపురి కలకంఠి
కంఠ సీమను
ముప్పేట మురిసిన
రమణీయ మణిహారం
రాఘవ సినీ కాంప్లెక్స్
(ఎయిర్ కండిషన్డ్ థియేటర్స్)
రెండు వసంతాలు నిండి
మూడవవత్సరంలో
అడుగిడబోతున్న
శుభసందర్భంలో
ఆదరించిన ప్రేక్షకులకు
అభిమానించిన ఆప్తులకు
మా హార్దికవందనవందనాలు

-యాజమాన్యం

# గుండెపోటు నివారించాలంటే....

గుండెపోటు (Heart Attack) ఎందుకొస్తుంది? ఎప్పుడొస్తుంది? ఎవరికొస్తుంది ఎట్లా వస్తుంది? ఒకసారి గుండెపోటు వస్తే, ఇక ప్రాణాలకు సిద్ధం కావల్సిందేనా? గుండెపోటు వచ్చినవారు మామూలు మనుషుల మాదిరి తమ విధులను నిర్వర్తించుకో కూడదా? జీవితాంతం విశ్రాంతిగా గడపడం తప్ప, వారికి గత్యంతరం లేదా? గుండెపోటును నివారించడం ఎట్లా?

-సామాన్యుడి మెదడులో మెదిలే ఇటువంటి సమాధానాలు- అఖిల వైద్యశాస్త్ర ప్రపంచానికే కాకుండా- మనలోని సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యే మామూలు మాటల్లో చెప్పారు, డాక్టర్ బాక్యలింగం గారు- 25 తేది గవర్నమెంట్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన విలేఖరుల సభలో. నెల్లూరు లయన్స్ క్లబ్బు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారు సంయుక్తంగా జరిపిన హృద్రోగ చికిత్సా శిబిరంలో అవిశ్రాంతంగా గిండారు, హాస్పిటల్ మాండ్రెస్ దెంట్ డాక్టర్ ఎం. ఎ. [illegible] గారు అధ్యక్షించిన ఆ సభలో మద్రాసు హృద్రోగ శస్త్రచికిత్సా నిపుణులు డాక్టర్ హాల్మన్ విక్టర్‌కూడా పాల్గొన్నారు.

లయన్స్, ఐ. ఎం. ఏ. శాఖలు ఈ నెల 18 తేదీన వి. ఆర్. కాలేజీలో ఒక హృద్రోగ చికిత్సా శిబిరం నిర్వహించి, 120 మంది రోగులను పరీక్షించారు.

**నెల్లూరు సభలో మద్రాసు నిపుణులు**

వారిలో 50 మందిని మాత్రం నిపుణులు పరీక్షించవాల్సిన కేసులుగా నిర్ణయించి, 25 తేది మరొక శిబిరం నిర్వహించారు: ఆ శిబిరానికి మద్రాసునుంచి డాక్టర్ హాల్మన్ విక్టర్, డాక్టర్ బాక్యలింగం వచ్చారు. ఆ సందర్భంగా జరిగిన విలేఖరుల సభలో ఇద్దరు డాక్టర్లు ప్రసంగించారు. డాక్టర్ విక్టర్‌గారు [illegible] మారుమూల గ్రామాలకు, వీలుకేంద్రాలకు అందుబాటుగా వాలంటూ ప్రసంగిస్తే, డాక్టర్ బాక్యలింగంగారు గుండెజబ్బులకు సంబంధించి జనసామాన్యంలో వున్న - బలంగా వున్న - కొన్ని అపోహలు, అనుమానాలను గూర్చి స్పష్టంగా చెప్పారు. డాక్టర్ ద్వయం ఇద్దరూ చాలా చిన్నవారు, విక్టర్‌గారి వయస్సు 43 అయితే, బాక్యలింగంగారి వయస్సు 39 ఏళ్ళే! అయినా మద్రాసులో డాక్టర్ విక్టర్ 'గుండెకోత' (Open heart Surgery)లో ప్రఖ్యాతులైతే, బాక్యలింగం గుండెజబ్బు చికిత్సలో, ముఖ్యంగా 'పేస్‌మేకర్' అనే పరికరాన్ని గుండెలో అమర్చటంలో, ఇప్పుడిప్పుడే పేరుకొస్తున్నారు. ఆయన గుండెపోటును గూర్చి చెప్పిన సంగతులు అందరూ వినదగినవి; ఆ సంగతులు అవశ్యం పాటించవలసినవి-

గుండెపోటు వంశపారంపర్యంగా, సంపన్న దేశాలలోనే వస్తుందని ఇటీవలదాకా అనుకుంటూ ఉండేవారు. కాని అది నిజం కాదు. గుండెపోటు ఇప్పుడందరికీ వస్తుంది; ముఖ్యంగా అభివృద్ధిచెందుతున్న దేశాల్లోకూడా అది 'నెంబర్ వన్'

-కొరకు 10 వ పేజీలో

# వెలుతురు వెల్లువలో చీకటి కోనలుగా శ్రీహరికోట దీవి గ్రామాలు!

"It was the best of the times, it was the worst of the times" అంటూ ప్రారంభిస్తాడు చార్లెస్ డికెన్స్ "Tale of two Cities" ను. దాన్ని తెలుగులో "అదివొక వైభవోజ్జ్వల మహోయుగం, వల్లకాటి అధ్వాన్నశకం, వెల్లివిరిసిన విజ్ఞానం, బ్రహ్మరాక్షసుడిలా అజ్ఞానం" అని చక్కగా అనువదించాడు తెన్నేటి సూరి "రెండు మహానగరాలు"లో:

సరిగ్గా ఈ వాక్యాలు గుర్తుకొస్తాయి- శ్రీహరికోట షార్ రాకెట్ కేంద్రాన్ని, దాని చేరువనే యింకా మట్టిలో దొర్లాడుతున్న శ్రీహరికోట దీవుల్ని చూస్తుంటే! శ్రీహరికోట దీవుల్లో ఇరకం, వేనాడు తప్ప, తక్కినవన్నీ షార్ కేంద్రం పుణ్యమా అని నామరూపాలు లేకుండాపోయాయి. ఒక్క ఇరకం, వేనాడు మాత్రం అటు చావు, ఇటు బ్రతుకూ కాకుండా ఊగిసలాడుతూ కాలక్షేపం చేస్తున్నాయి.

బంగాళాఖాతానికి సమీపంలో, పులికాట్ సరస్సు మధ్య ఒక ద్వీపంలాగా వున్నాయి వేనాడు, ఇరకం గ్రామాలు. చుట్టూ నీటిమడుగులు, మధ్యలో దిక్కు దిక్కుమాలినట్టు, తెప్పల్లాగ ఈ ఊళ్ళు, జానపదగాథల్లోని 'సప్త సముద్రంలావల దీవి' మాదిరి వుంటాయి. రాకపోకలంతా పడవమీదనే! నాగరికత మారింది-దూరానికి పూర్వపుటర్థం పోయిందన్న కవివాక్కు కిక్కడ అర్థంలేదు. ఇక్కడ వాహనం మారలేదు; దూరానికి పూర్వపుటర్థమూ మారలేదు. ఒకవైపు రాకెట్లలో రోదసి

**ఒక ఊరి కథ**

కెగిరిపోయి, కోటమైళ్ళదూరాన్ని క్షణాలతో కొలుస్తున్నా, ఇక్కడ మాత్రం ప్రయాణానికి నాటు పడవలేగతి!

అటుగానిత్తిప్పనుండి వేనాడుకు రోడ్డు వేయడం దాదాపు పదేళ్ళక్రితం ప్రారంభించారు. అది యింకా సాగుతూనేవుంది. రామాయణకాలంనాటి ఉడుతలవేసే ఈ సేతువు నిర్మిస్తున్నారో యేమో తెలియదు; అది ఎప్పటికి పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో కాదో కూడా తెలియదు.

రోడ్డు అట్లా ఒక అంతులేని కథగా మిగిలిపోగా, ఇక పడవప్రయాణమే మిగిలింది. అరంబాకంనుంచి నాటు పడవల్లో పులికాట్ సరస్సులో ఐదారు గంటలు ప్రయాణం సాగిస్తే, ఈ దీవులు చేరుకొంటాము. అదీ గాలివాటం సరిగ్గా వుంటేనే! 'ఆకాశవాణి'లో చెప్పినట్టు - "విశాఖపట్టణం వాతావరణ పరిశోధనా సంస్థ వారు అందజేస్తున్న సమాచారం ప్రకారం వాతావరణంలో మార్పులేమీ లేకపోతే" సరే; లేక గాలి కాస్త అలిగి మూతి విరిచి

—కొరకు 10 వ పేజీలో


**స్కూటర్ అమ్మబడును**

(బజాజ్-చేతక్)

-వివరములకు-

హెూటల్ సుందర్,

ఫోన్ నెం. 5319

ఆర్. టి. సి. బస్టాండు ప్రక్కన

నెల్లూరు.

**స్థలము అమ్మకం**

శ్రీనివాస్ సినిమా థియేటరు ప్రక్కన డోరు నం 16/644 గల 50 అంకణముల స్థలము (9 అంకణముల కట్టుబడితో) అమ్మబడును.

—వివరములకు—

వి. సుందరరామయ్య.

16/1171 కస్తూరిదేవినగర్,

పొగతోట - నెల్లూరు.

**అడ్రసు మార్పు**

తే 22-7-82 ది నుండి నేను నెల్లూరు కామాక్షినగర్ 10/661 యింటిలో చేరినాను. గమనించ ప్రార్థన.

వి. మాధవరావు. B. A. B. L.

అడ్వకేటు,



# ఆత్మకూరు తాలూకాలో కూడా బందిపోట్లు!

ఆత్మకూరు తాలూకా కుప్పూరు పాడులో 23 తేది రాత్రి పెద్ద చోరీ యత్నం జరిగింది; హత్యేమీ జరలేదుగాని,

జిల్లా వార్తలు

వేటకొడవలు చేతపట్టి, కత్తులతో పాటిని దొంగలు భీభత్సం సృష్టించారు.

దొంగలు ముగ్గురే. గ్రామంలోని పెద్దరైతు బిచి మాలకొండయ్య ఇంట్లో జొరబడ్డారట మాలకొండయ్య, ప్రక్కనే వుండిన మరొకరైతు వెంకటస్వామి అలికిడికి నిద్రలేచి, దొంగలతో కలబడ్డారట. వారు వెంకటస్వామిని కత్తితో పొడిచారట. ఈలోగా, చుట్టుప్రక్కల ఇళ్ళలోని వారు లేచి దొంగలను చుట్టుముట్టారట దానితో వారు జనం మీదికి రాళ్లు విసిరారు. తప్పించుకుపోయారట. ఐతే, ఎవరికీ దెబ్బలు తగలలేదు.

ఈలోగా కొంతమంది పోలీసులకు ఫోను చేయడంతో, వారు వచ్చి దారికాచి దొంగలను ముగ్గుర్నీ పట్టుకున్నారట. వీరిలో ఒకడిది రాయదుర్గం, ఒకడు గూడూరు, ఇంకొకడిది ఆత్మకూరునట.

దొంగలను అంతగా ఎదిరించగలిగిన గ్రామస్తుల ధైర్యం అభినందనీయం.

## తిప్పదొంగ దొరికాడు

కప్పరాళ్ళతిప్పకు చెందిన గుత్తి వెంకయ్య అనే దొంగను కావలి పోలీసులు పట్టుకొని, 19 వేల రూపాయల దొంగ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. కావలి సబిన్స్పెక్టర్ శ్రీ వి. వెంకటస్వామి ఈ దాడి జరిపారు.



25 తేది నెల్లూరు పెద్దాస్పత్రిలో జరిగిన హృద్రోగ చికిత్సా శిబిరం ప్రారంభసభలో మద్రాసు నిపుణులు డాక్టర్ చొక్కలింగం, డాక్టర్ పాల్మా విక్టర్, లయన్స్ క్లబ్బు అధ్యక్షులు వై శ్రీనివాసరావు, కలెక్టరు మహాపాత్ర ఐ. ఎం. ఎ. నెల్లూరుశాఖ అధ్యక్షుడు డాక్టర్ జి కోటేశ్వరరావు, మైకుముందు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వి. రమణరావు, వెనుక నిలబడివున్నవారిలో ఆర్థోపెడిషియన్ డాక్టర్ వై. కృష్ణరాజా ఉన్నారు (వార్తా వివేదిక 4 పేజీలో)

## అల్లూరు లయన్స్

అల్లూరు లయన్స్ క్లబ్ కొత్త కార్యవర్గానికి ఇటీవలే ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడుగా డాక్టర్ ఎం రామమూర్తి, ఉపాధ్యక్షుడుగా డాక్టర్ ఎం సాయిబాబు, కార్యదర్శిగా శ్రీ కె. భక్తవత్సలరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎన్. వరదారెడ్డి, కోశాధికారిగా శ్రీ పి. విద్యాసాగర్ ఎన్నికయ్యారు. డాక్టర్ మధుసూధనశాస్త్రి కిరీశిత పదవీస్వీకారం చేయించారు. నెల్లూరు ఎక్సైజ్ ఎస్. ఐ. శ్రీ బి ఎం రామిరెడ్డి మాట్లాడారు.

## ఉదయగిరి స్కూలు

ఉదయగిరి తాలూకా వెంగళరావు నగర్‌లో ప్రాథమికోన్నత పాఠశాలను, సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి 22 తేది ప్రారంభించారు. గండిపాలెం ప్రాజెక్టు ముంపుకు గురైన వారి

—గొరవ 7 పేజీలో

# పది ప్రాణాలు బలైపోయిన ఇస్కపల్లె కేసు తోసేశారు!

కోవూరు తాలూకా ఇస్కపల్లెలో 1980 మే 23 తేది హరిజనులకు పట్టపు వాళ్లకు మధ్య జరిగిన ఘర్షణలో, పట్టపువాళ్ళు నిర్దోషులని ఆదివనల్ జిల్లాజడ్జి శ్రీ ఎ. వీరన్న 27 తేది తీర్పు చెప్పారు: మొత్తం 62 మంది ముద్దాయిలను నిర్దోషులుగా తీర్పుచెప్పి విడదలచేశారు.

ఒక్క కోవూరు తాలూకాలోనే కాక, జిల్లా అంతటా సంచలనం కల్గించిన కేసు ఇది. ప్రాణానికి ప్రాణం అన్నట్లుగా జరిగిన ఈ ఘర్షణలో 10 నిండుప్రాణాలు బలైపోయాయి. వారిలో ఐదుగురు హరిజనులు; ఐదుగురు పట్టపువాళ్ళు. హరిజనులు పట్టపువాళ్ళ దాడిలో కత్తిపోట్లకు గురైతే, పట్టపువాళ్ళు పోలీసుల తుపాకులకు రాలిపోయారు.

23తేది ఉదయం పట్టపువాళ్ళు పెద్ద సంఖ్యలో హరిజనవాడమీదకు దాడిచేసి, హరిజనులను హత్యచేశారని, వారిని వెదరగొట్టడానికి అక్కడేవున్న పోలీసులు తుపాకులు పేల్చగా ఐదుమంది పట్టపువాళ్లు చనిపోయారని ప్రాసిక్యూషన్ కేసు.

ఐతే న్యాయమూర్తి, ఈ వాదనను అంగీకరించలేదు. ఇస్కపల్లెలో హరిజనవాడ, పట్టపుపాలెం ప్రక్కప్రక్కనే వున్నాయి. పట్టపువాళ్ళు తమ నిత్యకృత్యాలకైనా హరిజనవాడను దాటుకొని పోవాలి. అదీగాక పట్టపువాళ్ళు అమాయకులు, సంఘపరంగా హరిజనులకంటే బలహీనులు. ఈ అలుసుచూసుకొని హరిజనులు పట్టపువాళ్ళను వేధించారు. ఈ ఘర్షణ జరగడానికి కొన్నిరోజులు ముందుగా హరిజనులు, పట్టపువాళ్ళను మంచినీళ్ళు తీసుకపోనివ్వకుండా నిరోధించారు. ఇన్నిజరిగినా పట్టపువాళ్ళు ఘర్షణకు సిద్ధపడలేదు. వారు పోలీసులతో తమమధ్య రాజీచేయమని మొర పెట్టుకున్నారు. కాని, పోలీసులు పట్టించుకోలేదు. విచిత్రపరిస్థితులలో గత్యంతరం లేక ఈ ఘర్షణకు పట్టపువాళ్ళు దిగవలసివచ్చింది - అని శ్రీ వీరన్న అభిప్రాయపడ్డారు, ఈ అభిప్రాయంతోనే, పట్టపువాళ్ళను నిర్దోషులుగా భావించి కేసు కొట్టివేశారు.

ఈతీర్పులో న్యాయమూర్తి శ్రీ వీరన్న హరిజనుల ప్రవర్తనగురించి, పోలీసుల పాక్షికధోరణిగురించి కొన్ని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. "హరిజనులు సమా

—గొరవ 7 వ పేజీలో





REDUCED PRICES
Buy To-day
1-7-82 to 31-7-82




సాయినాథ్ అండ్ కంపెని
స్థాపితం: 1939 నెల్లూరు ఫోన్: 5078

శుభవార్త

మాడరన్ డీలర్సువారు ప్రవేశపెట్టిన అధునాతనమైన "సర్కిల్ సిస్టమ్" ను ఉపయోగించుకొనండి.

ఈ పద్ధతివలన మేము నిర్వహించు "మాడరన్ ఆర్టికల్స్" స్కీములో క్రొత్తగా చేరు సభ్యులు ఏ నెలలోనైనా మా స్కీములో చేరవచ్చును. చేరిన నెల నుంచి వారి నెల చందా చెల్లించవలయును. మరియూ ఆ నెల నుంచే వారి స్కీము ప్రారంభమగును.

-స్కీము వివరములు-

నెలకు రూ. 200 లేక రూ. 100/-
నెలకు ఒక ప్రైజు రూ. 10.000/-
నెలకు 4 నుంచి 6 మందికి రూ. 10,000/-
లేక రూ. 5000/ చొప్పున రూ. 1-25 వడ్డీతో అప్పులు

స్కీము ఆర్టికల్స్:- మోటారు సైకిల్, స్కూటర్, మొపెడ్, టెలివిజన్, రెఫ్రిజిరేటర్, ఏర్‌కూలర్, వాటర్‌కూలర్, టైప్‌రైటర్, వాటర్‌హీటర్, సూయింగ్ మెషన్, గ్రైండర్, టేప్ రికార్డర్. (టూ యిన్ వన్)

మాడరన్ డీలర్స్
జె. వి. ఆర్. బిల్డింగ్స్,
ట్రంకురోడ్ - నెల్లూరు.
ఫోన్: 4888

# నెల్లూరులో ఇంటర్ సీట్లకు మూడింతలు దరఖాస్తులు!

పెళ్లిచేసిచూడు, ఇల్లు కట్టిచూడు అన్నారు; దానికి, కాలేజీసీటు తెచ్చిచూడు అని కలపాల్సివస్తుంది నెల్లూరులో! అప్పోసప్పో చేసి పెళ్ళయినా చేయవచ్చుగాని, కాలేజీసీటు సంపాదించడంమాత్రం బ్రహ్మప్రళయంగా వుంది. మరీ ముఖ్యంగా జూనియర్ల ఇంటర్లలో, కోరిన గ్రూపులో సీటు దొరకడం అపురూపమైపోయింది.

మాదరేవన్న పుణ్యమా అని 10 వ తరగతిలో పాసుచేయడంమాని విద్యార్థులను పైతరగతికి 'పాస్' చేసేస్తుండడంవల్ల, జిల్లాలో ఏ కాలేజీకి పోటా జూనియర్ కాలేజీ సీట్లకు గిరాకీ పెరిగిపోతుంది. టౌనులో ఈరెడ్డి మరీ జాస్తి! టౌనులో 15 హైస్కూళ్ళుంటే, కాలేజీల సంఖ్య నాలుగంటే నాలుగు. ఇవిగాక, టౌనుకు చుట్టుప్రక్కల గ్రామాలలో చాలా హైస్కూళ్ళున్నాయి, వీటన్నిటినుంచి ఎగుమతయ్యే విద్యార్థులకు నెల్లూరు కాలేజీలే శరణ్యం. వీరుగాక, కడపవంటి ఇతరజిల్లాలనుంచి, ఉదయగిరి, నాయుడుపేటవంటి దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సంఖ్య కూడా తక్కువేమీకాదు. మరి ఇంతమందిని, నాలుగంటే నాలుగు కాలేజీలలో పర్దబెట్టడం సాధ్యమా?

అందువల్లే నెల్లూరు కాలేజీలు దరఖాస్తుల వరదలో, మునిగిపోతున్నాయి. వి. ఆర్. కాలేజీలో ఇంటర్‌లో 1100 సీట్లుంటే 3 వేలా చిల్లర అప్లికేషన్లు వచ్చాయట; సర్వోదయలో, ఇంటర్‌లో ఏదంటే ఐదే సెక్షన్లున్నాయి వీటిలో నర్కారు రూలు ప్రకారం 440 మందిని మాత్రమే చేర్చుకోవాలి. అట్లాకాక, 550 మందిని తోక్కినా, అంతకు మూడింతలు ఎక్కువ అప్లికేషన్లు (1750) వచ్చాయట. కె. ఎ. సి. కాలేజీకి రెండువేల దరఖాస్తులు రావడం మరీవిచిత్రం. టౌనుకు దూరంగా విసిరేసినట్లున్న ఈ కాలేజీలో సీట్లసంఖ్య 500. అంటే, అసలుకు నాలుగింతలు అన్న మాట. ఇక డి. కె. డబ్ల్యు కాలేజీ వుంది. అక్కడ ఇంత రద్దీ లేదుగాని, ఓవర్‌లోడ్ లేకుండాపోలేదు. డి. కె. కాలేజీ సీట్లసంఖ్య 450.

## జూనియర్ కాలేజీలు

దీన్నిబట్టి టౌనంతటికీ కలిసి 2600 మంది ఇంటర్‌విద్యార్థులు చదువుకొనే వీలుంటే, దాదాపు 7,500 దరఖాస్తులొచ్చాయన్నమాట. వీటిలో ఒకేవిద్యార్థి రెండు కాలేజీలకు, ఒకకాలేజీలోనే రెండు గ్రూపులకు విడివిడిగావేసిన అప్లికేషన్లు తీసివేసినా నికరంగా 6 వేల మంది విద్యార్థులు తేలవచ్చు.

వీరందరికీ ఉన్నకాలేజీలలో సీట్లివ్వడం అసాధ్యం, అసంభవం. అంటే టౌనులో సీటు దొరికిన విద్యార్థులకంటే, దొరకనివారే జాస్తికాబోతారీ ఏడాది. వి. ఆర్. కాలేజీవంటి చోట్ల 'పీట్ల'తో సీట్లిచ్చి, క్లాసుకు 150 మందిని తోక్కినా, అధమపక్షం రెండువేలమంది విద్యార్థులను ఈ విద్యాసంవత్సరం వీధుల పాల్జేయవలసివస్తుంది.

ఈ గడ్డుపరిస్థితి ఏటావుండేదే. ఐతే, ఈ ఏడాది మరింత విషమించింది, దీనికి నివారణ టౌనులో కనీసం మరొక రెండు కాలేజీలైనా నెలకొల్పడం! వదాన్యులకు గొడ్డుపోని నెల్లూరులో ప్రయత్నించవాలే గాని, మరొక కాలేజీ గగనకుసుమమేమీ కాదు. ఆర్. ఎల్. రెడ్డి దాతృత్వం నెల్లూరుమినహా, ఇతరచోట్లంతా రాణిస్తత్వం సిద్ధించుకొంటున్నది. ఆయన తలచుకొంటే జూనియర్‌కాలేజీ పెద్ద విషయంకాదు. కాని, ఆయన పేరుమాత్రం నెల్లూరీయులు కలకాలం తల్చుకొంటారు. సెయింట్ జోసఫ్స్ వంటి మిషనరీలకూడా ఒక కాలేజీ ప్రారంభించే ప్రయత్నం చేయకూడదా? వారికది చాలాసులువే! ○



స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజరు ఎ పి మైత్రేయ్ 12 తేది గూడూరు స్టేట్‌బ్యాంకువారు పేదమహిళలకు ఇచ్చిన కుట్టుమిషన్లు పంచిపెట్టారు. మైత్రేయ్‌గారికి యిటువైపు రీజనల్ మేనేజర్ ఎ. శంకర్, అటువైపు డిప్యూటీ రీజనల్ మేనేజరు ప్రహ్లాదరావు, గూడూరు బ్రాంచిమేనేజరు వై. వి కృష్ణయ్య

## జనవాణి

(2 వ పేజీ తరువాయి)

కౌన్సిలర్లుకూడా ఈవీధిలోనే కాపురం, వారికంటబడలేదా?

—పౌరుడు.

### స్పీడు బ్రేకర్లు

టౌనులో ట్రాఫిక్ కంట్రోలు చేయడానికి అక్కడక్కడా స్పీడుబ్రేకర్లు పెట్టారు; బాగుంది. ఐతే, వాటినెత్తిన యింతరంగు పూస్తే ఏమిపోతుంది? వంతెపేటకూడలిలో మునిసిపల్ ఆఫీసుకుపోయేదారిలో పెట్టిన స్పీడుబ్రేకర్లు వాహనం ఎగిరి కిందపడిన తర్వాతగాని కన్పించవు రోడ్డుకమ్ములో కలిసిపోయివుంటాయి వీటివల్ల స్పీడుతగ్గే సంగతి దేవుడెరుగుగాని, వాహనాలు, వాహనాలలోని మనుషుల నడుములు విరిగేట్లున్నాయి రంగుపూయిస్తే ఈబాధ లేదు.

నెల్లూరు —సి. వి. రావు

### దుర్గంధం

కాపువీధిలో, గుడ్లలంగళ్ళనడుమ కొంతఖాళీస్థలముంది రూప్‌సాగర్ అంగడి ప్రక్కనేవున్న ఈ జాగాలో హోటళ్ల ఎంగిలాకులు, చెత్తాచెదారం వేస్తున్నారు. వాటిని ఎత్తేవాడుడు లేనందువల్ల అవి కుళ్ళి దుర్గంధం వెదజల్లుతున్నాయి. వాటిమీద పందులు పొర్లాడుతుంటాయి. లక్షలతో వ్యాపారం జరిగే ఈ వీధిలో ఇటువంటి మురికికూపాలు దేనికో, మునిసిపాలిటీ ప్రభువులకే ఎరుక

నెల్లూరు -సి. రామచంద్రారెడ్డి ○

షాపురూమ్

బాడుగకు

నెల్లూరు పెద్దబజారు 1 టౌను పోలీస్ స్టేషను సమీపం ప్రస్తుతం లీలా ఫ్యాన్సీ స్టోర్సువున్న షాపురూము బాడుగకు ఇవ్వబడును. అందులో సరిక్రొత్తగా ఫిట్ చేయబడిన క్యాష్‌టేబుల్, రాక్సు అమ్మబడును.

అజంతా ఫ్యాన్సీస్

(జిల్లాకోర్టు ఎదుర)

నెల్లూరు - 524 003

●●●

# దివ్యస్మృతి

# గడి నరసారెడ్డి

## తృతీయ వర్ధంతి



నీ జ్ఞాపకాలను తలచుకొని, నీవు లేని ఈ లోకం నుండి నీ ఆత్మశాంతికై చిరకాలము జన్మరాహిత్యముగా నీవు దైవ సన్నిధిన వుండవలెనని అనుక్షణమూ ప్రార్థిస్తూ.

గడి వెంకటసుబ్బారెడ్డి - సీతారామమ్మ.
తండ్రి - తల్లి
మరియు
బంధుమిత్రులు

-అన్నారెడ్డిపాలెం.

తృతీయ వర్ధంతి 4-8-82

# ఆ ధన్యజీవి వెలిగించిన జ్యోతి ఆరిపోదు!

*

సమాజ నిరాదరణకు గురై
సోదర మానవ నిర్లక్ష్యానికి బలై
నేలరాలిపోనున్న నిర్భాగ్యులను
చేరదీసి, ఆదరించి
జీవంపోసిన పుణ్యమూర్తి-

*

అజ్ఞానాంధకారంలో
అల్లాడే అశేష దీనజనుల
హృదయ సీమలలో
విద్యాదీపం వెలిగించిన దివ్యజ్యోతి

*

ఆయన మూర్తి మా ఎదుట లేకున్నా
ఆ దివ్యస్మృతి మాత్రం మిగిలేవుంది-
మహత్తర ఆదర్శంతో
ఆయన వెలిగించిన
జ్యోతి రగిలిస్తూనే వుంది!



# స్వర్గీయ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి

## చతుర్థ వర్ధంతి

సందర్భంగా ఇవే మా కన్నీటి
నీరాజనాలు

### - ఆయన వెలిగించిన జ్యోతులు -

**హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘము**

నర్సరీ పాఠశాల-వాకాడు
ఎలిమెంటరీస్కూలు హరిజనకాలనీ వాకాడు
ఎలిమెంటరీస్కూలు గిరిజనకాలనీ వాకాడు
ఎలిమెంటరీస్కూలు విద్యానగర్
అప్పర్ ప్రైమరీ పాఠశాల వాకాడు
బాలుర హైస్కూలు వాకాడు
బాలికల హైస్కూలు వాకాడు
ప్రీవొకేషనల్ ట్రైనింగ్ కళాశాల వాకాడు
సైన్సు అండ్ ఆర్ట్సు కళాశాల విద్యానగర్
సంస్కృత కళాశాల విద్యానగర్
ఇంజనీరింగ్ కళాశాల విద్యానగర్
బి. ఇడి. కళాశాల విద్యానగర్
మోడల్ హైస్కూలు విద్యానగర్
కళాశాల అనుబంధ హాస్టల్స్ విద్యానగర్
అర్భనేజి వాకాడు
అనాథ వృద్ధశరణాలయం వాకాడు

Edited, Printed & Published by D. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thippasajuvari Street, Nellore-1, (A. P.)